

లీలకు ఈరోజు మొదటిసారి పెళ్ళిచూపులు.

ఒక మధ్య తరగతి అమ్మాయి పెళ్ళి చూపుల ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతాయో అలాగే జరిగాయి.

వరుడు బి. ఎ. బి. ఇడి; టీచర్ జాబ్ చేస్తున్నాడు.

పిల్లను కళ్యపరీక్ష చేస్తున్నట్లుగా, నిర్భయంగా కళ్ళు పత్తికాయలు చేసుకొని చూశాడు వరుడు. పిల్ల ఓరగా అయినా స్పష్టంగానే చూపింది.

ఇద్దరి కళ్ళలో కుతూహలంస్థానే సంతృప్తి నిండిపోయింది.

"ఇంట్లోకి వెళ్ళమ్మా!" లీల తండ్రి నారాయణరావు చెప్పాడు.

"ఆఁ ఇక ఇచ్చిపుచ్చుకోవడాల సంగతి మాట్లాడుకొందామా?" మధ్యవర్తి వ్యవహారంలోకి దిగాడు.

"పిల్ల నచ్చిన తరువాతకదా?"

"చెప్పవయ్యా, సుధాకర్‌రావ్! పిల్ల నచ్చిందా?"

"ఆఁ" సంతృప్తితో తలాడించాడు. "కొంచెం ఆ పళ్ళు ఎత్తులేకపోతే బాగుండేదండీ! అయినా పర్వాలేదనుకోండి నాకు నచ్చింది!"

పోల్కంపల్లి శాంతాదేవి



ప్రక్క గదిలో తలుపు ప్రక్కనే నిలబడి వుంది లీల. వరుడు అంత నిర్మొగమాటంగా, ఏమవడానికైనా తనకు హక్కు ఉన్నట్టుగా తన వళ్ళమీద కామెంట్ చేయడం నచ్చలేదు. ఆ పిల్ల ఒళ్ళు మండిపోయింది.

"ఏమ్మా? అబ్బాయి నచ్చాడా" అని తనను అడగరేం?

"ఆయన కళ్లు అంత మిడిగుడ్లలా ఉన్నాయేం? అయినా పర్వాలేదు. నచ్చాడు" అని చెప్పేది.

పెద్దల వ్యవహారం చాలా నిర్మొగమాటంగా, ఖచ్చితంగానే నడిచింది.

వరుని రేటు పదివేలుగా తేలింది. ఇంకా ఆడపిల్ల ల లాంఛనాలు, అవీ ఇవీ....

నారాయణరావు ముఖం కొంచెం పాలిపోయింది. ఆయన అయిదువేల నగదూ, ఉంగరం, గడియారంలాంటి లాంఛనాలైతే తనవల్ల అవుతుందనుకున్నాడు. ఆ మాటే తేల్చి చెబితే ఈ సంబంధం ఇప్పుడే బెడిసిపోతుందేమోనన్న జంకుతో,

"ఆదివారం నేనక్కడికి వస్తాను; అప్పుడు అన్నీ మాట్లాడుకొందాం" అన్నాడు.

పెళ్ళిచూపుల కార్యక్రమం ముగిసిపోయింది.

* * *

"ఏమిటే నువ్వు మాట్లాడేది?" లీల తల్లి విద్దూరంగా అడిగింది.

"వరకట్నం పదివేలుకాదు;.....కట్నం పేరుతో అతడు ఒక్క పైసా తీసుకొన్నా నేనతడిని చేసుకోను;" లీల ఖచ్చితంగా చెప్పింది.

"కట్నం ఇవ్వకపోతే అతడెందుకు చేసుకొంటాడే విన్నూ? రంభవని చేసుకొంటాడా? మినిస్టర్ బిడ్డవని చేసుకొంటాడా?" ఆమె తీవ్రంగా అంది.

"చేసుకోకపోతే సరే."

"పెళ్ళి పెటాకులు లేకుండా మా గుండెల మీద కుంపటిగా ఉండిపోతానంటావా?"

"నాకంటే ఆయిదేళ్ళు పెద్దవాడు అన్నయ్య; వాడుకాని గుండెల కుంపటి నేనయ్యానా?"

"వాడికీ నీకూ పోలికేమిటే? వాడు మగాడు. ఏనుగు చచ్చినా వెయ్యే, బ్రతికినా వెయ్యే అన్నట్టు మగాడు పెళ్ళి చేసుకొన్నా పేరే. చేసుకోకపోయినా పేరే. ఆడముండ బ్రతుకు అలాకాదే?"

"ఆడది ముండా?" కంపరంగా చూసింది. మనజాతిని మనమే కించపరుచుకోవడం ఎందుకమ్మా? మగాడి అండ ఆడదానికి ఎంత అవసరమో, ఆడదానితోడు మగాడికి అంతే అవసరం, ఆడది సంపాదించుకోనన్నాళ్లు అతడి ప్రభుత్వం చెల్లిందికాని, ఇప్పుడు ఆడది సంపాదించుకొంటోంది. అతడి పప్పులేం ఉడకవు."

"బాగుందమ్మా వాదం; సంపాదనే సమానత్వం తీసుకువస్తుందా? నువ్వు కట్నంఇచ్చి అతడిని పెళ్ళిచేసుకోకపోతే అతడికి పెళ్లి కాదనా? మధ్యవర్తి చెప్పనే చెప్పాడు. మీ నాన్నగారిని చాటుకు పిలుచుకొని; సిరిపురం వాళ్ల పన్నెండువేలు ఇచ్చి రెండెకరాల పొలం వ్రాసిచ్చి, పట్నంలో ఇల్లు కొనిస్తామని వెంట పడ్డారట. తొందరగా సంబంధం నిశ్చయం చేసుకోకపోతే చెయిదాటి పోతుందట; ఇంత మంచి సంబంధం చేజార్చుకోవడం మీ నాన్నకు ఇష్టంలేదు. అందుకే ఆ పల్లెలో ఆ రెండెకరాలు బేరం పెట్టడానికి వెళ్లారు."

"మిమ్మల్ని సర్వనాశనం చేసే ఈ పెళ్ళి నేను చేసుకోను; నన్ను ఎక్కువగా బలవంత పెడితే నా శవమే చూస్తారు;"

లీల విసురుగా గదిలోకి వెళ్ళిపోయింది.

* * *

ఆరేడిళ్ల వాడుకొనే నూతి దగ్గర ఆడంగుల సంభాషణ ఇలా సాగుతోంది.

"విన్నావా, పిన్నీ? మొన్న సుశీలమ్మ కూతురికి పెళ్ళిచూపు లయ్యాయా? వాళ్లు పదివేలు కట్నం లాంఛనాలు గట్రా అడిగారట, తండ్రి ఎలాగో తంటాలుపడి ఇవ్వడానికి సిద్ధపడితే, కట్నం తీసుకొనే వరుణ్ణి నేను చేసుకోను పొమ్మందట, ఆ పిల్ల!"

"ఆ ఎత్తుపళ్లకే అడిగి ఉంటారు పదివేలు." కిసుక్కున నవ్వు. "ఈవిడేమైనా తిలోత్తమా? ఊర్వశా? లేక పెద్ద ఉద్యోగస్తురాలా? వాళ్ల నాన్న ఇండియా ప్రధానా? నువ్వే ఒక కట్నం వేరేకట్నమేల భామా అని ఆ వరుడు ముందుకురావడానికి? ఈవిడొక్కతి మీదినుండి ఊడిపడింది కాబోలు;"

"ఆ పిల్లదంతా మగరాయడి పోజులెద్దూ; రిజల్ట్సు వస్తూనే ట్రైనింగ్‌కు వెడుతుందట. ఉద్యోగం చేస్తుందట;"

"చేయనీ; ఎంతమంది చేయడంలేదు? తనేమిటో ప్రత్యేకంగా పుట్టుకొచ్చినట్టు కట్నం తీసుకొనేవాడిని పెళ్ళిచేసుకోననడమేమిటి? ఆ పిల్ల వాడికి కట్నం ఇచ్చి ఇంకెవ్వరూ పెళ్ళి చేయరనా?"

"మళ్ళీ ఎవరితోనూ అనక కాని, మా రమణిని ఆ పిల్లవాడికి ఇద్దామనుకొంటున్నాం. నారాయణరావుకు పోటి వెళ్లనట్టు అప్పుడే ఎందుకు అడగాలని ఊరుకొన్నాం, అటో, ఇటో తేలుతూనే వాళ్ళు అడిగిన దానికి ఓ రెండువేలు ఎక్కువిచ్చి చేసినా బాధలేదు. రాజాలాంటి సంబంధమాయె; ఉద్యోగం చేస్తు

న్నాడు. పైగా పల్లెలో పొలం, ఇల్లు ఉన్నాయి. మనకు తగిన సంప్ర యం కూడా.''

ఈ సంభాషణలో పాల్గొని, కిస ్కన నవ్వినావిడే తన పాత్ర మినహాయిం ుకొని అందరిమాటలూ సుశీలమ్మ చెవిలో ింది. ''ఆ రాధమ్మ గుంటకాడి నక్కలా కాచు క్కూర్చుంది. మీరు పిల్లమాటవిని అంత మంచి సంబంధం పోగొట్టకోకండి. దినా: వయాసో భయాన్నో వప్పించం ఆ పిల్లను.''

సుశీలమ్మ కంటనీరు పెట్టుకొని, పమి టతో తుడుచుకొంటూ ''ఏం చేయను ్మా? బొత్తిగా పెడసరం పిల్ల అయింది బల వంతంచేస్తే వస్తానంటుందా?'' అంది

నారాయణరావు పల్లెనుండి అప్పు తిరిగి వచ్చారు. ఆయన ముఖం వాడిపోయ అల సట సూచిస్తూంది. అయినా పని సా ుకు వచ్చిన ఉత్సాహం ఆయన దా ిలేక పోతున్నాడు.

''ఒకేసారి వారంరోజులు వెళ్లారే ఈపూ టొస్తారు, ఆపూటొస్తారు అని మూడు జుల నుండీ మీకోసం చూస్తున్నాను.''

''పోయినపని కానిదే ఎలా వ ్తాను? డబ్బు చేతిలో వేసుకొనే వచ్చాను. మనం ఇదో అదో అని తాత్సారంచేస్తే ఆ సం ంధం కాస్తా జారిపోతే...''

''ఇల్లు అలుకగానే పండగకాదు ండి'' ఆవిడ ముఖం ముడుచుకొని, భర్తకు ్నానా ఏకి నీళ్లు తోడబోతూ, ''ఇవాళ క్కడి మండో మీకు ఉత్తరం వచ్చింది. అల్మా రాలో ఉంచాను చూడండి'' అంది.

నారాయణరావు అల్మారా తెరిచి కవరు తీసుకొన్నాడు. ''వస్తామని, ఇంకారా దేమి టని రాశారేమో; ఒకేసారి కట్నండబు ్తీసు కువెళ్లి వాళ్ల చేతిలోపెట్టి, ఏకంగా ముహ ్తం పెట్టుకురావాలి.''

కవరు చించి ఉత్తరం బయటికి ీశాడు.

''శ్రీ సుధాకర్ రావుగారికి,

నమస్కారం.

నా ఎత్తుపళ్లమీద మీరు కామెంటు ిసరి నప్పుడు మీరు కొంచెం సోషల్‌గా ఉం ారని పించింది. తరువాత తెలుపుతామని బెట్ట చేయ కుండా పెళ్లిచూపుల రోజే మీ అభిప్ర యం (నేను నచ్చానని) చెప్పడం దాన్ని లపరి చింది. కానీ, పెద్దమనుషులు కట్నకానుకలు మాట్లాడుకొంటున్నప్పుడు మీరు మౌనం వహించడం చూస్తే నా ఊహ తలక్రిందు లైంది.

మీరు చదువుకొన్నారు. ఉద్యోగం చేస్తు న్నారు. వెనక స్థిరాస్థివుంది. మీకెందుకింకా మీకు కాబోయే భార్య సర్వలాంఛనాలతో రావాలన్న కోరిక?

మా స్థితిగతులేమిటో మీకు తెలియకపోతే నేను చెబుతాను.

మా నాన్నగారు మధ్యతరగతి గృహస్థు. నా తర్వాత ఆడపిల్లలున్నారు పెళ్ళిళ్ళకు. చదువులకు మగపిల్లలున్నారు. ఏ నెల కానెల తలభారమయ్యే ఖర్చుతో సతమతమయ్యే సంసారి మా నాన్నగారు.

అతడినుండి మీరు పదివేల కట్నం, గట్రా అడిగారు.

ఎక్కడినుండి తెస్తారు అంత డబ్బు?

తిండిగింజల కాధారమైన పొలం అమ్ము తున్నారు.

నా ఒక్కదాని పెళ్లికే ఈ ఆస్థి అమ్మితే ముందు పిల్లల భవిష్యత్తు ఏమిటి?

భారతంలో ఓ కథ ఉంది.

బకాసురుడనే ఓ రాక్షసుడు ఉంటాడు.

వాడు రోజూ ఊరిమీదపడి చేతికందిన వాడిని పట్టుకొని కరకర నమిలేస్తుంటే ఊరంతా హడలిపోయి వాడితో ఒక ఒప్పందం చేసుకొంటారు. నిత్యం ఓ బండెడన్నం. బండికికట్టిన దున్నలు, బండికట్టుకు వెళ్ళిన మనిషి వాడి కాహారం అవుతారని, ఇలా విచ్చల విడిగా ఊరిమీదపడి తినకూడదని.

బకుడు ఒప్పుకొంటాడు.

బకుడి విందు వంతుప్రకారం నిత్యం ఒకో ఇంటికి వస్తూంటుంది.

వంతు తగిలిన ఇంటివారి శోకం వర్ణించడం ఎవరి తరం?

అలాంటి శోకమే ఇప్పుడు ప్రతి ఆడపిల్ల తల్లిదండ్రులూ అనుభవిస్తున్నారంటే అతిశ యోక్తి కాదు.

బండిలో అన్నం, బండికికట్టిన జీవాలు, బండితోలిన మనిషీ వాడికాహారమైపోయినట్టే- ఒక ఆడపిల్ల పెళ్ళిచేసి పంపేప్పటికి వరకట్న మనే ఈ బకుడికి ఆహారమౌతున్నారు ఆడపిల్ల తలిదండ్రులు. ఆడపిల్లను అత్తవారింటికి పంపి సర్వం కోల్పోతున్నారు.

ఆనాడు బకుడి వధకు భీముడిని పంపింది కుంతీదేవి.

వరకట్నమనే ఈ బకుడి సంహారానికి ఇంకా భీముడు పుట్టలేదు.

పిల్ల తల్లిదండ్రుల శాపనార్థాలేవీ ఈ బకుణ్ణి కించిత్ కూడా బాధించడంలేదు. వాడు విజయ గర్వంతో పీగిపోతూనే ఉన్నాడు. ఈ బకుడికి ఆహారమయ్యే వంతు ప్రతి ఇంటికీ వస్తూనే ఉంటుంది.

మిమ్మల్ని సంస్కారంచూపమని అడగడం తెలివి తక్కువ.

నా కసలు ఈ వివాహపు తంతుమీద కూడా సదభిప్రాయం లేదు.

స్త్రీకి పురుషుడి అండ ఎంత అవసరమో

అతడికీ ఆమె తోడు అంతే అవసరం। ఇద్దరి స్త్రీ పురుషుల కలయిక అనివార్యం। దానికి వివాహమన్న పేరుపెట్టి ఆచారం పేరున అర్థం లేని తతంగం నడుపుతున్నారు.

ఈ తతంగానికి ప్రతి మధ్య తరగతి కన్యాదాతా బలై పోతున్నాడు.

వివాహపుతంతు ముగిసేసరికి ఇరువైపులా ఎంత మిగులుతుందని చూసుకొంటే వధువు ఒంటిమీద కొద్దిగా నగలు, పట్టుచీరలు. వరుడికి సూటూ బూటూ గడియారం లాంటివి. మిగతా దంతా వ్యర్థమే. కానుకలు. కట్నాలు పట్టుకు రాలేక బంధువులకు అగచాట్లు।

బంధువులు రాకపోతే, భజంత్రీలు మ్రోగక పోతే వధువు మెడలో పడే ఆ మూడుముళ్ళు గట్టిగా పడవా? ఆ బంధం బలంగా నిలువదా?

ఈ ఆచారాలు ఒకనాడు ఏదో ఒక ఉద్దేశ్యంతో, ప్రయోజనంకోసమే ఏర్పడి ఉండొచ్చు. ఈనాడు మనది బీదదేశం. ప్రతి పైసా అమూల్యంగా వాడుకోవలసిన ఈ రోజుల్లో అర్థంలేని ఈ ఆచారాలవల్ల ఎంతో డబ్బు వ్యర్థమైపోతూంది। ప్రస్తుతపరిస్థితుల్లో ఇది అర్థంలేని, ప్రమాదకరమైన ఆచారం।

నిజంగా నేను మీకు నచ్చితే, నా భావాలను మెచ్చితే కానీ కట్నంలేకుండా రెండు పూల దండలతో నన్ను పెళ్ళిచేసుకోండి। ఉంటాను-లీల.''

నారాయణరావుకు ఒళ్ళు మండుకొచ్చింది. మర్యాదస్తుడు కాబట్టి ఈమెచేసిన ఘనకార్యానికి తిరిగి దుయ్యబట్టకుండా, ఆ ఉత్తరం తనకే పంపించి ఊరుకొన్నాడు। ఇంకే ఉత్తరమూ లేదందులో.

''లీలా!'' పిలుపుకాదు, గర్జన.

''ఏమిటి, నాన్నా?''

ఆయన కూతురు ముఖంలోకి ఎగాదిగా చూశాడు.

''ఏమిటి, నాన్నా? అలా చూస్తావు?''

''ఇంత గొప్పదానివి ఎప్పుడు అయి పోయావా అని।''

తండ్రి చేతిలో ఉత్తరం చూస్తూనే, సుధాకరరావు ఏదో రాశాడని తెలుసుకొంది లీల. కాని, నిబ్బరంగా నిలబడింది.

''పెళ్ళి చేసుకోకుండా నువ్వు ఏం చేయా లనుకొన్నావ్?''

''ఆడపిల్లకు పెళ్ళికంటే మరో పరమావధి లేదని చెప్పేకాలమూ ఇది, నాన్నా?''

''ఉద్యోగంచేసి నీ జీవితం నీవు గడుపు కోవడంతోనే సమస్యలు తీరిపోతాయను కొన్నావా? పెళ్ళికాని ఆడపిల్ల బయట కాలు పెడితే ఎన్ని నిందలు చుట్టుకొంటాయో నీకు తెలియదా?''

''పెళ్ళయిన ఆడది బయట కాలుపెట్టినా నిందలు చుట్టుకొంటూనే ఉంటాయి। కాకపోతే కొంచెం తక్కువేమో.''

''కన్న తలిదండ్రులపట్ల నీకేమీ బాధ్యత లేదా?''

''బాధ్యత ఎందుకులేదు, నాన్నా? ఆ బాధ్యత కోసం నా ఆదర్శాలనూ, ఆలోచనలూ బలి పెట్టుకోవాలా?చూస్తూ ఈ బకాసురుడి విందుకు మిమ్మల్ని బలిచేయలేను।''

''ఇది బలికాదమ్మా। తల్లిదండ్రులుగా మా బాధ్యత। ఆడపిల్లను కన్నాక ఒక అయ్య చేతిలో పెట్టాకే తృప్తి।''

''అందుకోసం మీరెంత అవస్థపడు తున్నారో నేను చూడడంలేదా?''

''ఈ బాధలోనే ఉందమ్మా ఆనందం।''

''ఉన్నదంతా ఊడ్చిపెట్టి, మీరు పొందే ఆనందమేమిటి? అవతలింకా పిల్లలులేరూ?''

అంత ఆగ్రహంలోనూ ఆయన కూతురు వేదన అర్థం చేసుకోకపోలేదు। ఆర్ద్రంగా కూతురి చుబుకం ఎత్తాడు.

''నువ్వొక్కదానివి ఈ నిర్ణయం తీసు కొంటే దేశంలో పెళ్ళికొడుకు లందరికీ ప్రాయశ్చిత్తం జరుగుతుందా, అమ్మా? ఎడారిలో వర్షబిందువులా ఎంతవరకు ఫలి స్తుంది నీ త్యాగం?''

''నా ఒక్కదానివల్ల ఏం ఉపకారం జరుగు తుందని ప్రతివర్ష బిందువూ కురవడం ఆగి పోతే ప్రపంచం గతి ఎలా మారుతుందో నువ్వు ఊహించలేవా, నాన్నా? నీ బిడ్డ ఒక ఉత్తమ గృహిణిగా మసలుకొని మీకు కీర్తి తేవాలన్న తాపత్రయం విడిచి ఆమె ఒక మనిషిగా, వ్యక్తిత్వంతో బ్రతకాలని ఆశీర్వదించండి, నాన్నా!''

* * *

ఈ కథను ఇంకా పొడిగించాలనీ. ముగింపు చెప్పాలనీ నేననుకోవడంలేదు.

ముగింపు పాఠకుల అభిరుచికీ, ఆలోచనకీ వదిలిపెడుతున్నాను।

కాని, ఒక సంగతి మాత్రం చెప్పదలుచు కొన్నాను.

ఇది అంతర్జాతీయ మహిళాసంవత్సరం. మనం ఎన్నో సమస్యలను చర్చించుకొని సమాధానాలు చెప్పుకోవలసి ఉంది. ఒక పథకం ప్రకారం నడుచుకోవలసి ఉంది.

మనల్ని ఎక్కువగా పీడిస్తున్నది వరకట్న సమస్య.

''వరకట్నానికి వ్యతిరేకంగా ఆందోళన జరుపుతూ రచనలు చేయ''మన శరత్‌బాబును తరుచూ కోరేవారట ఆడపిల్లల తలిదండ్రులు.

అందుకు జవాబుగా, ''మీ పిల్లకు పెళ్ళి చేయొద్దండి'' అని చెప్పాడు శరత్‌బాబు.

ఆయన జవాబు పుల్లవిరుపుగా, పెడసరంగా, విపరీతంగా ఉన్నప్పటికీ ఒక గొప్ప ఉపదేశం చేశాడు ఆయన।

శరత్‌బాబు వరకట్నాలకు నిరసన, ప్రత్యేకంగా రచనలు చేశాడో లేదోగాని కట్నం దురాచారంగా నిరసిస్తూ, వరకట్నా పిశాచంగా వర్ణిస్తూ, దాన్ని శపిస్తూ, వరకట్న తీసుకొనేవాళ్లను రక్తం పిండుకు రాక్షసులుగా అభివర్ణిస్తూ, వాళ్లని కుసంస్కా లుగా భావిస్తూ, వరకట్నాన్ని అతి తీవ్రం ఖండిస్తూ అనేకులు అనేకంగా రచనలు చేసారు, చేస్తున్నారు, చేస్తారుకూడా.

పాశీలు విరిగిపోవలసిందేగాని ఫలి మాత్రం అవంతకూడా జరుగలేదు. ఈవిధమై రచనలవల్ల వరుడూ, వరుని తలిదండ్రు దయార్ద్రహృదయులై పోతారని, కన్యాదా రక్షిస్తారని నమ్మకమేం లేదు.

అసలు రచనలవల్ల ప్రయోజనం ముంటుం అంటే- ఉంటుంది తప్పకుండా.

వర్ణాంతర వివాహాల్ని, విధవా పునర్వి వాహాల్నీ, స్త్రీ విద్యనూ ప్రోత్సహిస్తూ, అతిబా వివాహాల్ని ఖండిస్తూ, ఇంకా ఇలాంటి మ అవిశ్వాసాలను దుయ్యబడుతూ ఆనాడు కలు ఆవేశంగా ఆవేశంతో రాశారు. ఫలితం మనం ఇప్పుడు చూస్తున్నాం.

ఎవరో ఏ ఉపదేశమో నోటితో చె ఆచుట్టూ జనమే వింటుంది. కాని, రచన మాల మాలలా వాడవాడలా వెలుస్తుంది. ప్రతి మనిషిలో ఆలోచన రేపుతుంది. కదలిక కలి గిస్తుంది.

ఒక వరకట్నం విషయంలోనే (అవినీతి, నైతికపతనం ఇంకా ఉన్నాయనుకోండి. ప్రస్తుతానికి వాటిని వదిలేద్దాం) రచనాశాల కలాలు, పెద్దల హితోక్తులూ విఫలమౌతు న్నాయి. ఎక్కడ పడుతోంది తప్పటడుగు?

శరత్‌బాబు ఉపదేశం ప్రస్తుతం మన సమాజంలో ఎంతవరకు ఆచరణీయం?

వయసొచ్చిన పిల్లకు పెళ్ళి చెయ్యకుండా కూర్చుంటామంటే ఆ తలిదండ్రుల్ని సమాజం ఎంతవరకు గౌరవిస్తుంది?

మనిషికి ఒక వయసు వచ్చాక, గృహస్థుగా బాధ్యతలు స్వీకరించిన తరువాత సమాజం అంటే అతిగా భయం ఏర్పడుతూంటుంది: దాటి కట్టడులకు తప్పనిసరిగా లొంగిపోతూ ఉంటాడు. సంఘవ్యతిరేకంగా ఏదిచేయాలన్నా అతడిని దుర్బలత ఆవహించి ఉంటుంది: అతనికి వయసొచ్చిన ఆడపిల్ల గుండెలమీద కుంపటి అవుతుంది. ఆడపిల్లను ఒకింటికి పంపడమనేది బకాసురుడికి చేసుకొన్న ఒప్పందం లాంటిది. గుండెలమీద కుంపటి తొలగించుకోవడానికి బకాసురుడికి విందు అవుతున్నాడు కన్యాదాత!

వాళ్ళను అని లాభంలేదు. వయసు ఎదుగు తున్న కొద్దీ స్వతంత్రమైన ఆలోచనలు నశించి సంఘజీవనానికి ఎక్కువగా అలవాటు పడటం జరుగుతుంది మనిషికి.

బకుడి సంహారానికి భీముడు పుట్టవలసింది యువతరంలోనే.

వేడి నెత్తుటినుండే రావాలి విప్లవం!

ప్రతి కన్యా ఆడపిల్లగాకాక మనిషిగా ఆలోచించితే తప్ప, మరి మార్గాంతరంలేదు!

అలాంటి ఆడపిల్లలకు సంఘంనుండి, తలిదండ్రులనుండి ఎలాంటి అండదండలూ లభించవు కాబట్టి, వరకట్నం నిరసించే పెద్దలూ, ప్రభుత్వమూ వాళ్ళకవసరమైన అవ కాశాల్ని కల్పించాలి!

వరకట్న నిషేధాలూ, శిక్షలూ ఇదివరకే ఆచరణలో అర్థరహితమైనవిగా తేలిపోయాయి కాబట్టి, మరొక క్రొత్తమార్గం అన్వేషించక తప్పదు.

ఇది ఒక వ్యక్తి సమస్యకాదు. సంఘ సమస్య. దేశసమస్య! ★

దీపావళి

దేదీప్యమాన కాంతి చిహ్నం దీపావళి. లక్షలాది దీపాల కాంతి నూతన సంవత్సరారంభ సూచనగా రేపటి దారికి వెలుగులు వెదజల్లుతుంది. మీ ముందుచూపు ఎల్లప్పుడూ కాంతివైపుండేలా, తమకు అందే యీ సందేశం నీడల జాడలను మీ వెనుకబడేలా చేస్తుంది.

దీపావళిచ్చే సందేశమే సిండికేట్ బ్యాంకు అందించు సందేశం. ఈనాడు మిమ్ము గూర్చి ఆలోచిస్తూ, రేపటి సంక్షేమానికి కావలసిన జాగ్రత్తలు తీసుకొంటుంది. దీపావళి దీపకళిక వలెనే, సిండికేట్ బ్యాంకు మీ దారిలో కాంతిని వెదజల్లి మీ సుఖసౌఖ్యాలను గుర్తించేలా చేస్తుంది.

బ్యాంకింగ్ అభ్యుదయ పథంలో యాభై సంవత్సరాల సేవ

సిండికేట్ బ్యాంకు

హెడ్ ఆఫీసు:

మణిపాల్ (కర్ణాటక రాష్ట్రము)